# మనం

అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

శుక్రవారం | ఫిబ్రవరి 10 | 2023 | పేజీలు 08


## ఎఫ్ పి. షాపు డీలర్ల నియామకం నిలుపుదల

### - ఆర్డీవో మధుసూదన్



అనంతపురం ఫిబ్రవరి 9, మనం న్యూస్ :

ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన కారణంగా ఫిబ్రవరి 1న ప్రకటించిన ఎఫ్ పి. షాప్ డీలర్ల నియామకం నిలుపుదల చేయడం జరిగిందని అనంతపురం ఆర్డీవో మధుసూదన్ తెలిపారు. ఈ ఎలక్షన్ అయిపోయిన తర్వాత తిరిగి నియామక తేదీని ప్రకటించడం జరుగుతుందని అన్నారు. కావున గార్లదిన్నె, బుక్కరాయసముద్రం, సింగనమల, యల్లనూరు, పుట్లూరు తహసీల్దార్లు ఈ విషయాన్ని స్థానికంగా ఉన్న ఆసక్తిగల ప్రజలకు తెలియజేయాలని తెలిపారు.



## ఉల్లికల్లులో అక్రమ ఇసుక తవ్వకాలు

వ్యతిరేకంగా పెన్నా నది వద్ద రైతులతో మాజీ ఎమ్మెల్యే జెసిపి ఆర్ ధర్నా.

- పోలీసులతో వాగ్వాదానికి దిగిన మాజీ ఎమ్మెల్యే జేసీ పి ఆర్.
- మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డిని అరెస్ట్ చేసిన పోలీసులు.

పెద్దపప్పూరు మండల పరిధిలోని ఉల్లికల్లు గ్రామ సమీపంలో ఉన్న పెన్నా నది వద్ద వందలాది లారీలతో అక్రమ ఇసుక తరలిస్తున్నారని సమాచారంతో మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు.



ఉల్లికల్లు వద్ద ధర్నా చేస్తున్న జెసిపిఆర్.

ఇసుక రీచ్ కు పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న పోలీసులు మైనింగ్ అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదని అందుకే రైతులతో అక్రమ ఇసుకను అడ్డుకోవడం జరిగిందని జెసిపిఆర్ పోలీసులకు సూచించారు.

పోలీసులు ఇక్కడ ధర్నా చేయడానికి మీకు అనుమతులు లేవని మీరు వెంటనే వెళ్లి పోవాలని మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి కి ఎస్సైలు, సిఐలు సూచించారు. పోలీసులుమాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి మధ్య కొద్దిసేపు వాగ్వివాదం జరిగింది.

మిగతా 02

## వైసీపీ దోపిడికి పోలీసులే రక్షణా?

**• మాజీ మంత్రి కాలువ**



రాష్ట్రంలో అధికార వైసీపీ నాయకుల దోపిడీకి, యధేచ్ఛగా వారు సాగిస్తున్న అక్రమాలకు పోలీసులు వత్తాసు పలకడం చట్ట విరుద్దమని మాజీ మంత్రి, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు.

మిగతా 02

## అప్పర్‌భద్ర ప్రాజెక్ట్‌కు అనుమతులివ్వడంపై పోరాడుతాం.!

• రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



08



## పిల్లల చదువు కోసం... ఓ అమ్మ తాపత్రయం

**• భర్తను కోల్పోయి జీవన పోరాటం...**

**• చేయి చేయి కలపండి.. అనంత ఆడపడుచు ఉషాను ఆదుకుందాం రండి...**

అనంతపురం ఫిబ్రవరి 9, మనం న్యూస్:

కుటుంబాన్ని పోషించే పెద్దదిక్కు దూరమైతే ఆ కుటుంబ పరిస్థితి వర్ణనాతీతం. అందులోనూ ఆ కుటుంబంలో చదువుకునే పిల్లలుంటే ఇక చెప్పనవసరం లేదు. పిల్లల చదువు కోసం ఓ అనంత ఆడపడుచు పడుతున్న కష్టం ఇది.

03

## మన జగనన్ననే మళ్లీ ముఖ్యమంత్రిని చేద్దాం

-ఏపీ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి..

మిగతా 04

## మంచి చేసే జగనన్నపై విషం కక్కుతున్నారు

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి...

మిగతా 02

## స్మశాన వాటిక స్థలాన్ని కాపాడాలని వినతి

మిగతా 05

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వం యొక్క లక్ష్యం

**- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి**



ప్రజా సంక్షేమమే ప్రభుత్వం యొక్క లక్ష్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి పేర్కొన్నారు.

08

# మంచి చేసే జగనన్నపై విషం కక్కుతున్నారు

## - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి...





**గార్లదిన్నె, ఫిబ్రవరి 09 మనం న్యూస్ :**

పేద ప్రజలందరికీ మంచి చేసే జగనన్నపై దుష్టచతుష్టయం అంతా కలిసి విషం కక్కుతున్నారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా యల్లనూరు మండలం వెంకటాంపల్లి గ్రామంలో పర్యటించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తేనె కారిపోయేలా మాటలు చెప్పే తెలుగుదేశం నేతల మాటలు నమ్మి మోసపోవద్దని చెప్పారు. 14ఏళ్లు ముఖ్యమంత్రిగా చేశానని చెబుతూ తిరిగే చంద్రబాబు హయాంలో, రూపాయి అవినీతి లేకుండా నేరుగా ప్రజల చేతుల్లోకి డబ్బులు రావడం ఎప్పుడైనా చూశామా? అని ప్రశ్నించారు. ప్రజలకు చెందాల్సిన సొమ్ములు నేరుగా వారి ఖాతాల్లోకే చేరడం, భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఇదే ప్రథమం అని అన్నారు. కాళ్లు అరిగిపోయేలా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగడమే కానీ, ఇలా నేరుగా ఇంటికే తీసుకువచ్చే వ్యవస్థలని ఎప్పుడైనా చూశారా? అని ప్రశ్నించారు. ఇంత చక్కగా ప్రభుత్వాన్ని నడుపుతూ పేద ప్రజలకు సహాయ పడుతుంటే దుష్ట చతుష్టయం కళ్లతో చూడలేకపోతోందని అన్నారు. చుట్టూ నలుగురు జనాలు కూడా లేకుండా తిరిగే పప్పు లోకేష్ కూడా జగనన్నను అనడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. మాట్లాడితే నోరు కూడా తిరగని ఆ పప్పు నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు.

**జగనన్నే మీ భవిష్యత్తు**...ఇదే అందరూ గుర్తు పెట్టుకుని, గుండెల మీద చేయి వేసుకుని నిలబడాలని ప్రజలకు తెలిపారు. ఇదే గ్రామంలో జగనన్న సంక్షేమ పథకాల లబ్ధిదారు ఈశ్వరమ్మ ఇంటికి వెళ్లారు. జగనన్న ప్రభుత్వం నుంచి వచ్చే పథకాల ద్వారా ఆ కుటుంబానికి ఎంతటి మేలు జరిగిందో పేరుపేరునా వివరించారు.

| | |
|---|---|
| వైయస్సార్ పంటల భీమా ద్వారా..... | రూ.66,837 |
| వైయస్సార్ రైతు భరోసా ద్వారా..... | రూ.40,500 |
| జగనన్న వసతి దీవెన ద్వారా..... | రూ.20,000 |
| వైయస్సార్ పించన్ కానుక ద్వారా..... | రూ.51,000 |
| ఇన్పుట్ సబ్సిడీ ద్వారా..... | రూ.20,000 |
| జగనన్న విద్యా దీవెన ద్వారా..... | రూ.1,92,500 |

మొత్తం చేకూరిన లబ్ది రూ.3,90,837 అక్షరాల మూడు లక్షల తొంభై వేల ఎనిమిది వందల ముప్పై ఏడు రూపాయలు అని తెలిపారు. వెంకటాంపల్లి గ్రామంలో ఆలూరు ఫౌండేషన్ మరియు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఫౌండేషన్ (అమెరికా) నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసారు. కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య,ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి,ఎంపీపీ, జడ్పీటీసీ, సింగిల్ విండో ప్రెసిడెంట్, ఎంపీటీసీలు, సర్పంచులు,మండలకన్వీనర్,నాయకులుమరియుకార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉదయాన్నే దర్శనమిస్తున్న మద్యం బెల్టుషాపులు

**పామిడి ఫిబ్రవరి 09 మనం న్యూస్ :**



స్థానిక మండలంలోని పరిధిలోని మద్యం దుకాణాల్లోని మద్యం .దుకాణాల్లో నే కాకుండా పొద్దు పొడవక ముందే మద్యం దర్శనమిస్తోంది. ఒకప్పుడు ఒక్కరికీ 3 బాటిళ్లు మాత్రమే అన్నది ఎక్కడికి పోయింది మండలంలో ఇప్పుడు ఎక్కడ చూసినా ఉదయాన్నే టీ దొరక్కపోయినా మద్యం మాత్రం ఏరులై పారుతు బెల్టు షాపులను తలపిస్తోంది.ఇది ఎక్కడనుండి వస్తోంది బాక్స్ లు బాక్స్ ల మద్యం వారికి ఎక్కడినుండి వస్తోంది .అది మరెక్కడో కాదు మన ప్రభుత్వ దుకాణాల నుండి వస్తోంది . అది ఒక్కరికీ 3 బాటిల్లు మాత్రమే అన్నది ఎక్కడికి పోయింది. కేసులు కేసులు మద్యం ఎలా విక్రయిస్తున్నారు.ఇది ఎవ్వరికి పట్టలేదు అంటే అందరూ తెలిసినా మకెందుకులే అని వదిలేస్తున్నారు సంబంధించిన అధికారులు ఏమి చేయలేకపోతున్నారు.

# జెసి ప్రభాకర్ రెడ్డి అక్రమ అరెస్టును ఖండిస్తున్నా

## - శింగనమల నియోజకవర్గ ద్విసభ్యకమీటి సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి..

**గార్లదిన్నె, ఫిబ్రవరి 09 మనం న్యూస్ :**



ఇసుక అక్రమ రవాణా పరిశీలనకు వెళ్లిన తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ని అక్రమంగా అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నానని గురు వారము శింగనమల నియోజకవర్గ ద్విసభ్యకమీటి సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల అభ్యున్నత కోసం అధికార పార్టీ అరాచకాలను ప్రశ్నించడానికి ఈ వయసులో కూడా ప్రభాకర్ రెడ్డి గారు తీవ్రంగా శ్రమిస్తున్నారని ఆయన తెలిపారు. అటువంటి వ్యక్తిని తాడిపత్రి ప్రాంతంలో పలు అక్రమాలు జరుగుతున్న నిరంతరం పోరాటాలు చేస్తున్నాడని అందులో భాగంగా ఇసుక అక్రమ రవాణాను పరిశీలించడానికి వెళ్లిన పెద్దాయనను పోలీసులు అరెస్టు చేసి జిల్లాలో పలు ప్రాంతాల్లో తిప్పడాన్ని తాను తన పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నానని శింగనమల నియోజకవర్గ ద్విసభ్యకమీటి సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ అధికారులు అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో కాకుండా చట్టపకారం పనిచేయాలని సూచించారు.

మొదటి పేజీ తరువాయి

# వైసీపీ దోపిడికి పోలీసులే రక్షణా?

**అనంతపురం బ్యూరో ఫిబ్రవరి 9,మనం న్యూస్ :**

పెద్దపప్పూరు పోలీస్ స్టేషనుకు కూత వేటు దూరంలో వైసీపీ నాయకులు సాగిస్తున్న అక్రమ ఇసుక దోపిడీని ప్రశ్నించిన తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రోజుకు 70 నుండి 80 టిప్పర్లతో యధేచ్చగా వైసీపీ నాయకులు ఇసుకను దోచేస్తున్న స్థలాన్ని క్షేత్ర స్థాయిలో జేసీ ప్రభాకర్ రెడ్డి పరిశీలించడం నేరమా అని ప్రశ్నించారు. వైసీపీ వారు సాగిస్తున్న అక్రమాల గురించి ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి కృషి చేస్తున్న ప్రభాకర్ రెడ్డిని ఉదయం నుండి గార్లదిన్నె, పామిడి, వజ్రకరూరు, ఉరవకొండ పోలీసు స్టేషన్ల చుట్టు తిప్పడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ప్రతిపక్ష పార్టీ నాయకులను వేధించడానికే పోలీసు వ్యవస్థ ఉందా? అంటూ నిలదీశారు. ఇంకెన్నాళ్లు వైసీపీ నాయకుల దోపిడీలను సమర్ధిస్తారు, వాళ్లు సాగిస్తున్న అక్రమాలకు కొమ్ము కాస్తారన్నారు. అనంతపురం జిల్లాలో వైసీపీ నాయకులు చేస్తున్న అక్రమ ఇసుక దందాపై సమగ్రమైన విచారణ జరిపించడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే జేసీ ప్రభాకర్ రెడ్డి గారిని బేషరతుగా విడుదల చేయాలని కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. తప్పుడు కేసులు పెడితే తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# ఉల్లికల్లులో అక్రమ ఇసుక తవ్వకాలు



**తాడిపత్రి, ఫిబ్రవరి 9, మనం న్యూస్ :**

అక్రమ ఇసుక తవ్వకాలపై కేసు నమోదు చేయాలని మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఫిర్యాదు తీసుకొని మీరు వెంటనే ధర్నా విరివింప చేయాలని జేసీ ప్రభాకర్ రెడ్డికి సూచించడంతో అరెస్టు చేస్తారేమో చేసుకోండి పోలీసులు మీకు ఒక దండం అంటూ కనీసం మీరు పోలీస్ స్టేషన్లో ఉంచితే పెరగడం మాత్రం పెట్టండి అని పోలీసులకు జెసిపిఆర్ తెలియజేశారు. వెంటనే పోలీసులు జెసి ప్రభాకర్ రెడ్డిని పోలీసు వాహనంలోనే ఎక్కించుకొని పలు గ్రామాలు తిప్పుతూ చివరకు పెద్దపప్పూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు. మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డిని ఒక్కరినే పోలీసు జీపులో ఎక్కించుకోవడంతో ఎటు తీసుకో పోయారు అని తాడిపత్రి నియోజకవర్గం లోని టిడిపి నాయకులు, రాష్ట్ర టిడిపి నాయకులు, జిల్లా నాయకులు, జ్యోతి సోదరుల అభిమానులు ఆందోళనకు గురయ్యారు. ఎట్టకేలకు మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డిని పెద్దపప్పూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద పప్పు రూపోలీస్ స్టేషన్ కు తరలి వెళ్లారు . గంట తర్వాత పోలీసులు మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి విడుదల చేశారు.

# డ్రిప్ మందు తాగి 16గొర్రెలు మృతి.

**బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 09 మనం న్యూస్**

బ్రహ్మసముద్రం మండల పరిధిలోని తిప్పయ్య దొడ్డి గ్రామానికి చెందిన గొల్ల శరణమ్మ కు చెందిన 16 గొర్రెలు మృతి చెందాయి.వివరాల్లోకి వెళితే వేసవి తాకిడికి తట్టుకోలేక వ్యవసాయ తోటలో నీళ్ళు తాగడానికి వెళ్లిన గొర్రెలు డ్రిప్ మందు వదిలిన నీరును తాగి మృత్యువాతపడ్డాయి.



## జగనన్న గృహ నిర్మాణాల పరిశీలించిన హౌసింగ్ డిఇ

**అమడగూరు, మనం న్యూస్, ఫిబ్రవరి 09** :మండల పరిధిలోని జేకేపల్లి, మహమ్మదాబాద్, కసంద్రం, చెర్లోపల్లి గ్రామాలలో గురువారం నాడు పుట్టపర్తి జిల్లా హౌసింగ్ డిఇ నాగరాజు పర్యటిస్తూ జగనన్న గృహ నిర్మాణాల పనులను ఆరా తీశారు. జియో టాక్ మరియు సిమెంట్ బస్తాల పంపిణీ బేస్ మట్టం ఆయన వెంటనే రెండవసారి జియో టాక్ చేసి బిల్లు అమలు చేయాలని విలేజ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సూచించారు. అయినంత వరకు సమయం వృధా చేయకుండా గృహాలు పూర్తిగా వేగవంతం చేపించాలని డి ఇ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ భాను ప్రకాష్, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ అమృత, వాణి, వర్క్ ఇన్స్పెక్టర్ మంజునాథ, గృహ నిర్మాణ లబ్ధిదారులు పాల్గొన్నారు.



# మినిమం ట్కెం స్కేల్ కు... సమానంగా జీతాలు ఇవ్వాల్సిందే!

**- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్**

**అనంతపురం ఫిబ్రవరి 9, మనం న్యూస్ :**



కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం గత మూడున్నర సం?లలో జారీచేసిన జివో లు 24, 40, 5 ప్రకారం మినిమం ట్కెం స్కేల్ అమలు చేయకుండా కేవలం 23% శాతం జీతం పెంచడం అన్యాయం. ప్రభుత్వం ఇచ్చిన జిఓల ప్రకారం వేతనాలు పెంచుతుందని ఎదురు చూస్తున్న తరుణంలో ఇచ్చిన జిఓలు అమలు చెయ్యకుండా రాష్ట్ర ప్రభుత్వం మడమ తిప్పడం సరైందికాదు. ఇప్పటికైనా కెజిబివి ఉద్యోగుల వేతనాలపై జారీచేసిన జిఓ ల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం మినిమం ట్కెంస్కేల్స్ అమలు చెయ్యాలని సిఐటియు జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి ఎస్ నాగేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. కెజిబివి లోని అన్ని క్యాడర్లు, సమగ్రశిక్షలోని అన్ని క్యాడర్లకు వేతనం పెంపును వెంటనే అమలు చెయ్యాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది. జిఓ ల అమలు కై కెజిబివి ఉద్యోగులు, సమగ్రశిక్ష ఉద్యోగులు నిర్వహించే అన్ని ఆందోళనలకు సిఐటియు జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నది.

ప్రభుత్వం ఇచ్చిన జీవో 24, 40, 5 లను మూడున్నర సం?లుగా అమలు చేయకుండా కేజీబీవీ బోధన సిబ్బందికి ప్రభుత్వం అన్యాయం చేసింది. గౌరవ వేతనం పేరుతో నిన్న జరిగిన మంత్రి మండలి సమావేశంలో ఆమోదించిన 23% వేతనం పట్ల కేజీబీవీ సిబ్బంది తమ బాధను, వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారు. 2018లో గత ప్రభుత్వం ఇచ్చిన ఎంటీఎస్ జీవో నెంబర్ 24ను విడుదల చేసింది. సమగ్రశిక్షలోని అనేక క్యాడర్లకు దాదాపు గత 7 సం?లుగా ఎటువంటి వేతన పెంపు చెయ్యలేదు. వేతన పెంపు పై ఉద్యోగులు జెఏసి ఉద్యమాలకు, సిఐటియు అన్ని స్థాయిల్లో రిప్రజెంటేషన్లు ఇవ్వడం జరిగింది. అలాగే ఈనెల ఫిబ్రవరి 2వ తేదీన ఏపీ సమగ్ర శిక్ష అభియాన్ కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జేఏసీ నాయకత్వం, మరియు కేజీబీవీ టీచర్లు కమిషనర్ గారు నేరుగా మాట్లాడినప్పుడు కూడా ఆ సమావేశానికి వెళ్ళిన టీచర్లు, జెఎసి నాయకత్వం కెజిబివి బోధన సిబ్బందికి ఎంటిఎస్ అమలు చేయాలని చెప్పడం జరిగింది.

టీచర్లు ఆందోళన, అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టిలో తీసుకోకుండా ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం జీతాలు పెంచకుండా 23% జీతాలు పెంచామని చెప్పి కేజీబీవీ టీచర్లకు, ఇతర సిబ్బందికి, సమగ్రశిక్ష ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కేజీబీవీ బోధనా సిబ్బంది జీతాలు పెంపుదల నిర్ణయాన్ని పునరాలోచించి మినిమం ట్కెమ్ స్కేల్ అమలు చేయాలని, సమగ్రశిక్ష లోని అన్ని క్యాడర్లకు వేతనపెంపు చెయ్యాలని సిఐటియు జిల్లా కమిటీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

---

# ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం

**• హారతులు పూలమాలలతో స్వాగతం పలికిన మహిళలు • ఎమ్మెల్యేదుద్దుకుంట శ్రీధర్ రెడ్డి**



**ఓబుల దేవర చెరువు, ఫిబ్రవరి09 మనం న్యూస్:**

అర్హత ఉన్న ప్రతిగడపకు సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు, గురువారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఓబల దేవర చెరువు సచివాలయం 1 లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి పీర్ల చావడి ఎస్సీ కాలనీ మహిళలు హారతులు పూలమాలతో ఘనంగా స్వాగతించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ అభిమానానికి ఎల్లప్పుడూ కృతజ్ఞతంగా భావంగా మీ సేవ చేసుకుంటానని ఆయన వారికి భరోసా కల్పించారు, అనంతరం గడపగడపకు వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు వారికి తెలియజేశారు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికి ఎటువంటి సిఫారసు లేకుండా సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆయన వారికి వివరించారు, ప్రతి గడపలోను ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి అపూర్వ స్వాగతం లభించింది, అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమూల్యకి రావడంతో మధ్యాహ్నం ఒంటిగంటకే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిలిపివేశారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజు నాయుడు, ఎంపీపీ పర్వీన్ భాను, నల్లమడ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ శ్రీధర్, ఎంపీడీవో పోలప్ప, సీనియర్ అసిస్టెంట్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి, ఇఓ ఆర్డీ రాజశేఖర్, అగ్రిబోర్డ్ చైర్మన్ లక్ష్మి రెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు రామసుబ్బారెడ్డి, శివారెడ్డి, సర్పంచులు గోవిందు ,జగన్మోహన్ చౌదరి, అబి దాబి,ఎంపీటీసీ రజిత, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి,గ్రామ కమిటీ కన్వీనర్ మండోజి ఆరిఫ్ ఖాన్, వార్డ్ మెంబర్ జానీ బాయ్, ఆకుతోటపల్లి బాబాజాన్, భారతి సిమెంట్ రఫీ, సహకార సంఘం మాజీ అధ్యక్షుడు చింత రామచంద్ర రెడ్డి, నాయకులు ఉంట్ల మహేశ్వర్ రెడ్డి .సూర్యనారాయణ రెడ్డి. పంచాయతీ సెక్రెటరీ రామలింగారెడ్డి, ప్రకాష్, మల్లూరి కృష్ణారెడ్డి, మల్లూరి బైపిరెడ్డి, గొల్లపల్లి వెంకట్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ నారాయణ, మరియు వైకాపా శ్రేణులు అధికారులు వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

---

## వైకాపా నాయకులపై తప్పుడు ఆరోపణలు,

# ప్రచారాలు చేస్తే సహించేదిలేదు.

**• అక్రమంగా ప్రభుత్వ భూములను స్వాహా చేసి ఇప్పుడు వాల్మీకుల చేసుకున్న భూమిని ప్రభుత్వ భూమి అంటున్నారు.**

**• టీడీపీ నాయకుల మీద మండిపడ్డ వైస్ ఎంపీపీ బోయ రామాంజినేయులు.**



ఈ కార్యక్రమంలో మాట్లాడుతున్న వైకాపా నాయకులు

**రాప్తాడు ఫిబ్రవరి 9 మనం న్యూస్ :**

అక్రమంగా ప్రభుత్వ భూములను స్వాహా చేసి ఇప్పుడు వాల్మీకుల చేసుకున్న భూమిని ప్రభుత్వ భూమి అంటున్నారు.వైకాపా నాయకుల పై తప్పుడు ఆరోపణలు, ప్రచారాలు చేస్తే సహించేదిలేదు.అని మండల వైకాపా నాయకులు తెదేపా నాయకులు పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు వైకాపా నాయకులు విలేకర్ల సమావేశంనిర్వహించారు .ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ బోయరామాంజినేయులు మాట్లాడుతూ గతంలో 2001వ సంవత్సరంలో టీడీపీ అధికారంలో ఉన్నపుడు పుల్లలరేవు గ్రామంలో ఉన్న కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు సర్పంచ్ పదవి కోసం వాల్మీకుల దగ్గరకు వచ్చి ఇనామినేషన్ చేయమని వాళ్ళ కాళ్ళ మీద పడి మరియు మీరు ఆ పని చేస్తే మీకు మా భూమిని ఇస్తామని చెప్పి సర్పంచ్ పదవి రాగానే ప్రభుత్వ పొరబోకుగా ఉన్న భూమిని పంచాయతీ రేజిలేషన్ ఇచ్చి ఒక వంద రూపాయలు చలనా కట్టించి అసైన్మెంట్ భూమిగా మార్చి వాల్మీకులకు ఇవ్వడం జరిగింది. అదే విధంగా అప్పుడు కమ్మ సామాజిక వర్గానికి కొమ్ము కాసినందుకు భూమిని ఇచ్చి ఇప్పుడు వారికి కొమ్ము కాయనందుకు అది ప్రభుత్వ భూమి అని అంటున్నారు. అప్పుడు సర్పంచ్ పదవిలో ఉండి ఆయనే స్వయంగా సంతకం చేసి ఇవ్వడం కూడా జరిగింది.2001 నుండి వాల్మీకుల సాగు చేసుకుంటూ ఉంటే ఇప్పుడు వైసీపీ నాయకులు అండతో ఆన్లైన్లో చేశారు అని అనడం ఎంత వరకు న్యాయం అని అన్నారు. వారు ఎప్పుడూ గుర్తుకు రానిది ఇప్పుడు మాట్లాడడం ఎలక్షన్స్ టైం దగ్గరకు వచ్చింది అని ప్రజలలో ఉన్న వైసీపీ ప్రభుత్వ మీద ఆదరణ చూసి ఓర్వలేక ఇలా అసత్య ఆరోపణలు, ప్రచారాలు చేస్తున్నారు. ఖబర్దార్ టిడిపి నాయకులరా.అంటూ వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకుల సంఘం నాయకులు, పుల్లలరేవు గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

---



# వివాహ రిసెప్షన్ లో పాల్గొన్న ఎమ్మెల్యే...

**నల్లచెరువు, ఫిబ్రవరి 9 మనం న్యూస్ :**

కదిరి న్యూ నేహా ప్యాలెస్ నందు నల్లచెరువు మండలం, కదిరి పూలకుంట వాస్తవ్యులు శ్రీ కడపల వెంకటరమణారెడ్డి కుమారుడు చి.. శరత్ కుమార్ రెడ్డి మరియు చి..ల..సౌ.. విష్ణు ప్రియ గార్ల వివాహ రిసెప్షన్ లో కదిరి శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్దా రెడ్డి పాల్గొని, వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే తో పాటు ప్రజా ప్రతినిధులు, ఎంపీపీ రమణారెడ్డి, వైస్ ఎంపీపీ నారాయణ స్వామి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ శంకర,సింగల్ విండో అధ్యక్షులు జయచంద్రారెడ్డి, ఎంపీటీసీలు, భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రమణ, కో ఆప్షన్ బట్టి హైదర్ వలి, మాజీ టెంపుల్ చైర్మన్ ఆనంద్ రెడ్డి, నాసు నరసింహులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

---

మొదటి పేజీ తరువాయి

# పిల్లల చదువు కోసం... ఓ అమ్మ తాపత్రయం

ఆ మహాతల్లి పిల్లల కోసమే జీవిస్తోంది. తన భర్తను బ్లడ్ క్యాన్సర్ తో పోగొట్టుకొని తన ముగ్గురు కూతుర్లతో బెంగళూరు మహా నగరంలో ఓ అలుపెరుగని పోరాటం చేస్తున్నది.3 వ తరగతి చదువుతున్న మోక్షిత,9 వ తరగతి చదువుతున్న షారెన్ మరియు పియూసి మొదటి సంవత్సరం చదువుతున్న దీప్తి , ముగ్గురూ చదువుల్లో రాణిస్తున్నారు.కానీ వారి తండ్రి అకాల మరణం వలన ఈ పిల్లల భవిషత్తు ప్రశ్నార్థకం అయింది.



ముగ్గురి పిల్లల చదువు ఖర్చు దాదాపు 60 వేలు.ఉష ఇంటి పనులు చేస్తూ వీరిని పోషించడమే అతి కష్టంగా మారిందని తెలిసింది. అందుకే పుట్టినిల్లు ,మన అనంతపురం వచ్చి సాయం కోరుతున్నది. ఇద్దరు పిల్లలు 9వ తరగతి, 1st ఇయర్ చదువుతున్నారు.వెంటనే వీరు అనంతపురం రావడం కష్టం.మరో సంవత్సరం అక్కడే చదవక తప్పని పరిస్తితి. అంత వరకు మనం మన అనంత ఆడపడుచు ఉషను ఆదుకుందాం రండి.తనకు మనం, మన అనంతపురం వారము ఉన్నామని ఉషకు ,ఆ ముగ్గురి పిల్లలకు అండగా నిలవాలని విజ్ఞప్తి.

ఉష గారి ఫోన్ పే / గూగుల్ పే నంబరు 8123201366

ఎం.ఉష అకౌంట్ నెంబర్..009110100035429

IFSC UBIN0800911. నిజంగా మానవత కలిగిన మనుషులారా, కాస్త విచారించండి నిజమని తెలుసుకున్నాకే సాయం చేయండి. అనంతపురంలోని ఆడపడుచును, అందులోను ఓ అమ్మను అండగా ఉందాం, చేయి చేయి కలుపుదాం సాయాన్ని అందిద్దామని మీ మనం న్యూస్ ముకులిత హస్తాలతో మానవత కలిగిన వ్యక్తులందరినీ కోరుతోంది.

# జగనన్ననే మళ్లీ ముఖ్యమంత్రిని చేద్దాం..

**- ఏపీ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి**

**గార్లదిన్నె, ఫిబ్రవరి 09, మనంన్యూస్ :**
1975 నుంచి మన రాష్ట్రంలో ఒక సెంటిమెంటు నడుస్తుంది.. శింగనమల నియోజకవర్గంలో ఏ పార్టీ ఎమ్మెల్యే అయితే గెలుస్తారో.. ఆ పార్టీయే అధికారంలోకి వస్తుందని ఏపీ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి అన్నారు. యల్లనూరు మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయం దగ్గర ఏర్పాటుచేసిన సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ శింగనమల సెంటిమెంట్ ప్రతి ఎన్నికల్లో రుజువైందని అన్నారు. అందుకు నిదర్శనం చెప్పాలంటే 2019లో మీ అందరూ జగనన్నవైపే ఉన్నారు. తనే ముఖ్యమంత్రి కావాలని అనుకున్నారు. అలా శింగనమలలో పద్మమ్మను గెలి పించారని అన్నారు. రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం ఏర్పాటైంది. ఇప్పుడు కూడా మనందరం ఏకతాటిపై నిలిచి పనిచేద్దాం. శింగనమల సెంటిమెంట్ నిజం చేద్దామని అన్నారు. ఒక ముక్కలో చెప్పాలంటే మనం మళ్లీ జగన న్నను ముఖ్యమంత్రిని చేసుకుంటేనే మన పిల్లల భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. గత పదేళ్లుగా ఎన్ని ఇబ్బందులున్నా మా వెనుకే ఉండి మమ్మల్ని ముందుకు నడిపిస్తున్న శింగనమల నియోజకవర్గ పార్టీ కార్యకర్తలు, నేతలు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు చెప్పుకుంటున్నామని అన్నారు. పేదవాళ్లకి మంచి చేయగలిగితేనే నాయకులుగానీ, పార్టీలు గానీ మనగలు గుతాయనే సత్యాన్ని జగనన్న పరిపాలనలో ప్రతీ రాజకీయనాయకుడు తెలుసుకున్నాడని సాంబశివారెడ్డి అన్నారు. పేదవాడికి పార్టీలపై ప్రేమనేది



ఉండదు. ఎవరు మంచి చేస్తే వారి పక్కనే ఉంటారు. వారికే ఓటు వేస్తారని తెలిపారు. ఈ నాలుగేళ్లలో ఈ సిద్ధాంతాన్ని నమ్మి జగనన్న పేదల కోసం సంక్షేమ పథకాలని అమలు చేస్తూ ప్రజాస్వామ్య చరిత్రలో నూతన శకాన్ని లిఖించారని అన్నారు. ఇక ఆఖరుగా చెప్పాలంటే గత ప్రభుత్వం చంద్రబాబు హయాంలో నిజంగా పేదలకు సాయం చేస్తే, ఆయనే గెలవాలి కదా అని అన్నారు. అలా జరగలేదు కాబట్టే పేద ప్రజలు జగనన్నవైపు తిరిగారని అన్నారు. ఇప్పుడు జగనన్నలాంటి వారిని వారు వదులుకోరని, వచ్చేది కూడా జగనన్న ప్రభుత్వమేనని అన్నారు. అందుకు మనం చేయాల్సిందల్లా అందరం ఏకతాటిపైకి వచ్చి పనిచేయడమేనని అన్నారు. కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య,ఎంపీపీ, జడ్పీటీసీ, సింగిల్ విండో ప్రెసిడెంట్, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల కన్వీనర్, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే గడప గడపకు మన ప్రభుత్వం : ఎమ్మెల్యే వైవీఆర్



**గుంతకల్లు, ఫిబ్రవరి 09, మనంన్యూస్ :**
పట్టణంలోని 7వ వార్డు కౌన్సిలర్ లింగన్న ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి అనేక సమస్యలను తెలుసుకుంటూ వాటిని పరిష్కరించారు. నవరత్నాల ద్వారా పథకాలను లబ్ధిదారులకు అందుతున్నాయా అనే విషయాన్ని వారి నుండి అడిగి తెలుసుకున్నారు. జగనన్నను ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ముందుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్.భవాని, వైస్ చైర్ పర్సన్లు, మునిసిపల్ కమిషనర్ బండి శేషన్న, కౌన్సిలర్ లింగన్న, సుంకప్ప, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జింకల రామాంజనేయులు, మార్కెట్ చైర్మన్ ఎస్వీ ఆర్ మోహన్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ భీమ లింగప్ప, సాంబ, మహదేవ్, ఫ్లైయింగ్ బాబు, నూర్ నిజామి ఎద్దుల శంకర్, త్యాగరాజు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్‌చార్జులు, మాజీ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, వార్డ్ సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

## గర్భిణీలకు పౌష్టికాహారం వితరణ



**బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 09, మనంన్యూస్ :**
గర్భవతులకు పౌష్టికాహారంతో పాటు, సామూహిక శ్రీమంతాలు శ్రీ అమీనమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు శిరాజ్ మోయినిద్దీన్ స్వామీజీ ఆధ్వర్యంలో జరిగాయి. అన్నం పరబ్రహ్మ స్వరూపం ఏది లోపించినా బ్రతకగలం కానీ అన్నం లోపిస్తే బ్రతకలేం. దానాలన్నింటిలోకి అన్నదానం మిన్న అని అన్నదానాన్ని మించిన దానం మరొకటి లేదని ఆకలి కొన్నవారికి అన్నం పెట్టడం ఎందుకంటే ఏది దానంగా ఇచ్చిన ఎంత ఇచ్చినా కూడా ఇంకా ఇంకా కావాలి అనిపిస్తుంది కానీ అన్నదానంలో మాత్రం తీసుకున్నవారు. ఇంక చాలు అని చెప్పి సంతృప్తిగా లేస్తారు. ఏ దానం ఇచ్చిన దానం తీసుకున్న వారిని మనం సంతృప్తిపరచలేకపోవచ్చు కానీ అన్న దానం చేస్తే మాత్రం దానం తీసుకున్న వారిని పూర్తిగా సంతృప్తిపరచవచ్చునని, బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో పట్టణ ఆరోగ్య శాఖ కేంద్రంలో ప్రతినెల నిర్వహిస్తున్న ప్రధానమంత్రి మాతృ సంయోజన పథకం కార్యక్రమంలో భాగంగా వైద్య పరీక్షల నిమిత్తం పాల్గొన్న గర్భవతులకు గురువారం శ్రీ అమీనమ్మ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పౌష్టికాహారంతోపాటు ఉచిత శ్రీమంతాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ యుగంధర్, వైద్యాధికారిణి స్వాతి లక్ష్మి, సిహెచ్ఓ మోహన్ కుమార్ తదితర వైద్య సిబ్బందితో పాటు ట్రస్ట్ నిర్వాహకులు, సభ్యులు పాల్గొన్నారు.

## భక్తుల సౌకర్యార్థం అదనపు గదుల నిర్మాణం

**నల్లచెరువు, ఫిబ్రవరి 09, మనంన్యూస్ :**
మండల పరిధిలోని శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి దేవస్థానం యందు భక్తుల సౌకర్యార్థం, వివాహాది శుభకార్యలకు అనుగుణంగా 10 డబల్ బెడ్ రూంలను నిర్మించడానికి పాలకమండలి సభ్యులు నిర్ణయించినారు. అందుకు గాను 4 రూంలను నిర్మించడం కొరకు నలుగురు దాతలు అంగీకరించారు. అందులో ఒక్కరు ఆలయ కమిటి చైర్మన్ దేవరింటి



భాస్కర్ రెడ్డి, దేవరింటిపల్లి. 2.నాగురి రామచంద్రా రెడ్డి, కదిరి.3 గోవిందు దామోదర్ రెడ్డి, పి.కొత్తపల్లి 4 పాలెం సుధాకర్, నల్లచెరువు. మిగిలిన 6 గురు దాతలు ముందుకు వస్తే నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుంది. అని తెలిపారు. దాతలు సంప్రదించవలసిన చిరునామ 9949992578 డి.భాస్కర్ రెడ్డి చైర్మన్ తెలియజేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అకస్మిక తనిఖీ

**బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 09, మనంన్యూస్ :**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బుక్కరాయసముద్రంకు జిల్లా మదర్ అండ్ చైల్డ్ అధికారి డాక్టర్ యుగంధర్ అకస్మిక తనిఖీ చేశారు. ప్రతి నెల 9వ తేదీన హైరిస్క్ గర్భవతుల కోసం ప్రత్యేకంగా నిర్వహించే ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత్ అభియాన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆరోగ్య పరీక్షల కోసం వచ్చిన గర్భవతులను వారికి అందుతున్న ఆరోగ్య సేవల గురించి ఆరా తీశారు. హైరిస్క్ గర్భవతులు ప్రతి నెల వారు తీసుకోవలసిన జాగ్రత్తలు, పోషకాహారం గురించి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క హైరిస్క్ గర్భవతి వారు కాన్పు కాగల తేదీకి ఒక నెల ముందే నుంచే వారు ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్షిత ప్రసవం అయ్యేలా అవగాన కల్పిస్తూ బర్త్ ప్లానింగ్, రవాణా సదుపాయాలు కల్పించేందుకు వీలుగా ఎఎన్ఎం ఏపీ హెల్త్ యాప్ తప్పక నమోదు చెయ్యాలని ఏఎన్ఎం వారికి ఆదేశించారు.



ఈరోజున 65 మంది గర్భవతులకు వైద్యాధికారి డాక్టర్. స్వాతి లక్ష్మి ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ, పిహెచ్ఎన్, ఎంఎల్ఎహెచ్ పి, సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. అమీన్ అమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భవతులకు ఉచిత అన్నదాన, శ్రీమంతం కిట్ ఉచితంగా అందజేశారు.

## ఇంటింటికీ కొళాయి ఏర్పాటుకి పైప్ లైన్ పనులు



**విడపనకల్లు, ఫిబ్రవరి 09, మనంన్యూస్ :**
పాల్తూరు పంచాయితీలో జీ.మల్లాపురం గ్రామంలో వై విశ్వేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ బ్యాలారాణి గ్రామంలో ఇంటి ఇంటికి తాగునీరు కోసం పైపు లైన్ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ నాయకులు శంకర్ గౌడ్, వన్నారెడ్డి, ఎర్రిస్వామిగౌడ్, ఏ.వన్నారెడ్డి, కావలి చంద్ర, కావలి వెంకటేష్, పాల్తూరు రాజశేఖర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మెడికల్ క్యాంప్



**గోరంట్ల, ఫిబ్రవరి 09, మనంన్యూస్ :**
మండల పరిధిలోని వానవోలు గ్రామంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ సుప్రిత ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. మెడికల్ క్యాంపులో విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సూచనలను వివరించి, అవసరం ఉన్నవారికి మెడిసిన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుప్రీతతోపాటు రమాదేవి, వెంకటరమణ, కవిత సౌభాగ్య, జస్వంత్ ఆశా వర్కర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రానైట్ వ్యర్థాల నుండి చెరువును కాపాడండి : సీపీఐ




**చిలమత్తూరు, ఫిబ్రవరి 09, మనంన్యూస్ :** చిలమత్తూరు మండలంలోని మొరంపల్లి వద్ద ఉన్న గ్రానైట్ ఫ్యాక్టరీల నుండి వెళ్లబడుతున్న వ్యర్థ పదార్థాల నుండి మొరంపల్లి గ్రామ చెరువును కాపాడాలని సీపీఐ జిల్లా సమితి సభ్యుడు కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొరంపల్లి గ్రామంలోని పశువులకు పశుగ్రాసం లేకుండా గ్రానైట్ వ్యర్థ పదార్థాలతో నిండిపోయి ఉండడంతో అవి తిన్న పశువులు అనారోగ్యాన బారిన పడుతున్నాయని, రైతుల పంటలపై దుమ్ము ధూళి పడి రైతులకు నష్టం వాటిల్లుతున్నదని, గ్రానైట్ వ్యర్థ పదార్థాలను చెరువులో వేయడం వల్ల చెరువు మొత్తం రాళ్లతో నిండి ఉన్నదని గ్రానైట్ వ్యర్థా పదార్థాలను చెరువు నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. చెరువులో వేసిన గ్రానైట్ వ్యర్థ పదార్థాలపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. గ్రామస్తులకు చెరువు వైపు పోవడానికి ఉన్న రోడ్డు మొత్తం గ్రానైట్ వ్యర్థాలతో నిండి ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు తెలిపారు. నీటిపారుదల శాఖ అధికారులు వెంటనే చెరువులో వ్యర్థ పదార్థాలు వేసిన ఫ్యాక్టరీ యజమానులపై చర్యలు తీసుకొని చెరువు నుండి గ్రానైట్ వ్యర్థ పదార్థాలను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు స్పందించకపోతే సీపీఐ ఆధ్వర్యంలో దశల వారి ఉద్యమాన్ని గ్రామస్థులతో కలిసి చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు గోవింద్ రెడ్డి, మండల సహాయ కార్యదర్శి మొరంపల్లి బాలచంద్ర, తాలూకా నాయకులు బాబు, ఇస్మాయిల్, ఫకృద్దీన్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కెవి చలపతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు ఆంజనేయులు, చేనేత కార్మిక సంఘం నాయకుడు వెంకటేష్, సిపిఐ మండల నాయకులు శంకర్, శ్రీనివాసులు, నాగిరెడ్డి, మహేష్, వేంకటేశ, గణేశ్ నాయక్, నాగరాజు, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో దళిత నాయకురాలుకు అవమానమా



## - మండిపడ్డ విహెచ్‌పీఎస్, ఎమ్మార్పీఎస్ నాయకులు

**కూడేరు, ఫిబ్రవరి 09, మనంన్యూస్ :** మండల కేంద్రంలో బిజెపి కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగిందని ఆ సమావేశంలో దళిత వర్గానికి చెందిన బీజేపీ దళిత మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కొట్టం జయలక్ష్మి అను నాయకురాలని దళితురాలు అనే ఉద్దేశంతో వేదిక మీదికి పిలవలేదన్నారు. ఈ సంధ్భంగా కూడేరులో విలేకరుల సమావేశంలో విహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ.. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న నేటికీ సమాజంలోనే కాకుండా పార్టీలో కూడా దళితుల పట్ల వివక్షత చూపుతున్నారని తక్షణమే ఇటువంటి వాటిని రూపుమాపాలని విహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్న అన్నారు. బిజెపి దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జయలక్ష్మి ఎదుగుదల చూసి ఓర్వలేని కొందరు బిజెపి నాయకులు ఈ విధంగా వివక్షత చూపుతున్నారని తక్షణమే ఇటువంటి వాటిని విరవించుకుని రూపుమాపుతూ ముందుకెళ్లాలని బిజెపి నాయకులను కోరారు. భవిష్యత్తులో ఇటువంటివి కొనసాగితే దళితుల ఆగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో విహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్నతోపాటు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాల ఈశ్వరయ్య, దళిత సంఘం నాయకులు ఆంజనేయులు, మైనార్టీ నాయకులు ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

# విధానసభ ఎన్నికల్లో బీజేపీ 150 సీట్లు సాధిస్తుంది



## - మళ్లీ అధికారం మాదే శ్రీరాములు ధీమా

**బళ్ళారి, ఫిబ్రవరి 09, మనం ప్రతినిధి :** 2023 విధానసభ ఎన్నికల్లో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని కూకటి వేళ్ళతో పేకలించి, ప్రజల ఆశీర్వాదంతో 150 సీట్లు సాధించి బిజెపి మళ్ళీ అధికారంలోకి వస్తుందని, రాష్ట్ర మంత్రి బి.శ్రీరాములు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం తాలూకా పరిధిలోని మోకా గ్రామంలో ఏర్పాటు చేసినపార్టీ ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రోజుకో అబద్దాన్ని చెబుతూఅధికారం చేపట్టేందుకు, కాంగ్రెస్ నాయకులు, డి. కే.శివకుమార్, సిద్ధరామయ్య శత ప్రయత్నం చేస్తున్నట్టు, కానీ వారి మాటలను రాష్ట్ర ప్రజలు వినే స్థితిలో లేరన్నారు. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్ నూతన బిల్లు, మోడీ నాయకత్వంలోని దేశ రక్షణ, సంక్షేమ అభివృద్ధి పథకాలే తమకు శ్రీరామరక్షగా పేర్కొన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రజల మధ్యనే ఉన్న తమకు ఈసారి రాష్ట్ర ప్రజలు బ్రహ్మ రథం పడతారు అన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ఈసారి రాబోయే ఎన్నికల్లోగ్రామీణ ప్రాంతం నుండి కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

### మంత్రి బి.శ్రీరాములుకు అఖండ స్వాగతం

మోకా గ్రామంలోని పాత మోకా నుండి కొత్త మోకా వరకు ఓపెన్ టాప్ జీప్‌లో వచ్చిన మంత్రి బిఎస్ రావులకు అఖండ స్వాగతం లభించింది. పార్టీ కార్యకర్తలు గజమాలను వేసి, పూల వర్షం కురిపించారు. రాబోయే విధాన సభ ఎన్నికల్లోబళ్లారి గ్రామీణ ప్రాంతం నుంచి పోటీ చేయాలని ప్రజల శ్రీరాములు ఈ సందర్భంగా ఒత్తిడి చేశారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్మశాన వాటిక స్థలాన్ని కాపాడాలని వినతి



**పెనుకొండ, ఫిబ్రవరి 09, మనంన్యూస్ :** మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామంలో ఉన్న దూదేకుల, ముస్లింల స్మశాన వాటికను కాపాడాలని గురువారం సబ్ కలెక్టర్ కార్తీక్‌కు దూదేకుల, ముస్లింల కులస్తులు వినతిపత్రం సమర్పించారు. శెట్టిపల్లి గ్రామానికి చెందిన గోపాల్ రెడ్డి అనే వ్యక్తి నల్ల బండలు బాతుకొని స్థలాన్ని ఆక్రమించుకొని ఇంటి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. తమ పూర్వీకుల కాలం నుండి ఈ స్థలంలో స్మశాన వాటిక ఉందని అది దురాక్రమణ కాకుండా చూడాలని సబ్ కలెక్టర్కు విన్నవించుకున్నారు. గ్రామంలో ఉన్న కొద్దిపాటి స్మశానవాటికనే వాడుకుంటున్నామని గ్రామంలో దాదాపు 80 కుటుంబాలు ఉన్నాయని, ఈ స్మశాన వాటికే తమకు ఆధారమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముత్తవల్లి కుల్లాయప్ప, రాష్ట్ర మైనార్టీ నాయకులు హుజూర్, ముస్తక్ జావిద్, బాబు, బాబయ్య తదితర దూదేకుల కులస్తులు పాల్గొన్నారు.

# గర్భవతులకు ఎస్ఐ ఆధ్వర్యంలో అన్నదానం



**కూడేరు, ఫిబ్రవరి 09, మనంన్యూస్ :** మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందుప్రధాన మంత్రి సురక్ష అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల పోలీస్ శాఖ ఎస్ఐ సత్యనారాయణ సుమారు 80 మంది గర్భిణీ మహిళలకు భోజనవసతి కల్పించారు. ప్రతి గర్భవతి రక్తహీనత తలెత్తకుండా సరైన పోషక విలువలు గల ఆహారం తినాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు అన్ని సేవలు పొంది సుఖ ప్రసవం జరగాలని ఏ తల్లి ప్రసవిస్తు మరనించకూడదని అలాగే, ఏ శిశువు పుడుతూ మరణించ కూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సత్యనారాయణ, సీహెచ్‌ఓలు టి.మోహన్‌బాబు, ఎన్.వరలక్ష్మి, సూపర్వైజర్ వెంకటలక్ష్మి, ఏఎన్ఎంలు ఏ.రవీంద్ర, దేవకరునమ్మ, ఆశలు, ఎంఎల్‌హెచ్‌పీ / సీహెచ్‌ఓలు, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# వెట్టిచాకిరి నిర్మూలన చట్టంపై విద్యార్థులకు అవగాహన



**గుంతకల్లు, ఫిబ్రవరి 09, మనంన్యూస్ :** అనంతపురం జిల్లా ఎస్పీ ఫక్కిరప్ప ఉత్తర్వుల మేరకు, గుంతకల్లు డిఎస్పీ యూ.నరసింగప్ప ఆద్వర్యంలో ప్రాథమిక హక్కులు, వెట్టిచాకిరి నిర్మూలనలో భాగంగా శస్త్ర కళాశాల విద్యార్థులకు వెట్టి చాకరి నిర్మూలనపై అవగాహన కల్పించారు. గుంతకల్లు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ కే. రామసుబ్బయ్య, గుంతకల్లు టు టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ పి.గణేశ్ ఐసిడిఎస్, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న అజంతా సర్కిల్ వద్ద ప్రతిజ్ఞ చేయించారు. వెట్టి చాకరి పనిలో చిక్కుకొని వారిని రక్షిస్తానని, వెట్టి చాకరి నిర్ములనకు కృషి చేస్తానని, ఈ నేరంలో ప్రమేయం కలిగిన వారిని చట్టం ముందు నిలబెట్టేందుకు ప్రయతిస్తానని, నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంకు గుంతకల్లు శస్త్ర కాలేజీలో చదువుచున్న సుమారు 150 విద్యార్థిని, విద్యార్థులు, శస్త్ర కాలేజీ విద్యార్థులు, లెక్చలెర్స్, మహిళ పోలిసులు తదితరులు పాల్గొన్నారు.

# బాబా సన్నిదానంలో భక్తులు ప్రత్యేక పూజలు



**మడకశిర, ఫిబ్రవరి 09, మనంన్యూస్ :** మడకశిర పట్టణంలో రెండవ షిర్డిగా పేరుగాంచిన శ్రీ షిర్డిసాయిబాబా దేవాలయంలో గురువారం భక్తులు వివిధ ప్రత్యేక పూజలను జరిపించారు. మాఘ మాసం గురువారం కావడంతో బాబా సన్నిధానం భక్తులతో కిటకిటలాడింది. భక్తులకు అన్నదానంనకు దాతలు ముందుకు వచ్చారు. వై.వి.తిమ్మారెడ్డి వై.టి శాంతమ్మ వై.బి.హళ్ళి, పుట్టకవెల్లప్ప, సావిత్రమ్మ మడకశిర, అంజలి వెంకటరమణ మడకశిర, బీడప్పా గారి నాగరాజు, నరేష్, బుల్లసముద్రం, రంగస్వామి రేకులకుంట, గంగమ్మ గువ్వలపల్లి, నాగరాజు, ఉమాదేవి, బేగర్లపల్లి, సతీష్ కుమార్ పావగడ, ఎన్.లక్ష్మీదేవి, మంజుల చీపులేటి, ఉమాదేవి హరికృష మడకశిర, ఎంజి విశ్వరప్ప సుశీలమ్మ, మధుడి సతీష్ కుమార్ హరికృష్ణ హిందూపూరం, వినయ్ కుమార్ దొమ్మతిమరి, శ్రవణ్ కార్యిక్ మడకశిర, అన్నదానానికి సహాయ సహకారాలు అందించిన వారి కుటుంబ సభ్యులందరికీ ఆసాయి దేవుని దివ్య అను గ్రహం అభించుగాక అంటూ ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రార్థించారు.

# అర్హత ఉన్న ప్రతి ఇంటికి జగనన్న సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే

**అగళి, ఫిబ్రవరి 09, మనంన్యూస్ :**

అర్హత ఉన్న ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని శాసనసభ్యులు డాక్టర్ తిప్పేస్వామి పేర్కొన్నారు, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన గురువారం అగళి మండల పరిధిలోని నరసంబుది గ్రామంలో, తదితర వీధులలో వైకాపా శ్రేణులతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తిప్పేస్వామికి పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గడపకు వెళ్లి ఆప్యాయంగా పేరుపేరునా పలకరించి వారికి వస్తున్న సంక్షేమ ఫలాలు వివరాలు తెలియజేస్తూ ఇక ఏవైనా సమస్యలు ఉన్నాయా అంటూ ప్రజలను అడిగి మరి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా పరిష్కరించదగ్గ సమస్యలను ఎమ్మెల్యే అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ఈ సందర్భంగా కాలనీలకు మౌలిక సదుపాయాలతో పాటు సిమెంట్ రోడ్లు ఇంటి పట్టాల గురించి ఎమ్మెల్యేని కోరగా ఆయన తక్షణమే సంబంధిత శాఖ అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. అభివృద్ధి, సంక్షేమం రెండు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రెండు కళ్ళు లాంటివని అన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటివక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నళిని, ఎంపిడివో శ్రీనివాస్ రావు, కన్వీనర్ మహేంద్రప్ప,



ఎంపీపీ రేణుక కామరాజు, సర్పంచ్ సరస్వతి వెంకటస్వామి, పంచాయతీ కార్యదర్శి వేణు గోపాల్, ఎంపీటీసీ మంజుల సతీష్, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ బిదురమ్మ చంద్రప్ప, కో ఆప్షన్ మెంబర్ నాసిర్, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, నాయకులు, జేసిఎస్ కన్వీనర్, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, సోషల్ మీడియా కన్వీనర్లు, కో కన్వీనర్లు సచివాలయ సిబ్బంది, అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, రేషన్ షాప్ డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ వాలంటీర్లు, ఆశా వర్కర్లు, మండల స్థాయి వైఎస్ఆర్పిపి సీనియర్ నాయకులు, వైస్సార్సీపీ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉరవకొండ అభివృద్ధే లక్ష్యం : మాజీ ఎమ్మెల్యే



**ఉరవకొండ, ఫిబ్రవరి 09, మనంన్యూస్ :**

ఉరవకొండ మేజర్ పంచాయతీని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే లక్ష్యంగా ముందుకుపోతున్నామని నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. రూ.10లక్షల పంచాయతీ నిధులతో ఉరవకొండ పట్టణంలో అధునాతన హైమాక్స్ లైట్లు ఏర్పాటుకు సర్పంచ్ లలితమ్మ, జడ్పీటీసీ పార్వతమ్మ, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేజర్ పంచాయతీ సుందరీకరణలో భాగంగా వైస్సార్ సర్కిల్, బైపాస్, కనేకల్ క్రాస్ తదితర ప్రాంతాల్లో హై మాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే అభివృద్ధి పనుల్లో భాగంగా ఐదు కోట్ల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయని చెప్పారు. త్రాగునీటి సమస్య పరిష్కారానికి ఉదిరిపికొండ నుంచి త్వరలో పైపులైను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదేవిధంగా జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి ఉచిత కుళాయిలను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ద్వారా మరిన్ని నిధులు మంజూరు చేయించి మేజర్ పంచాయతీని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సుశీలమ్మ, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఓబులేష్, కురుబ,ఎంబిసి కార్పొరేషన్ల డైరెక్టర్లు గోవిందు, జోగి వెంకటేష్, జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యుడు మీరం బాషా, వార్డు సభ్యులు, ఎంపిటిసిలు, జిల్లా అధికార ప్రతినిధి వీరన్న, ఎస్సి సెల్ నాయకులు బసవరాజు, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రిస్వామి, పంచాయతీ ఈఓ గౌస్, ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి

**- ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్**




**ఉరవకొండ, ఫిబ్రవరి 09 మనంన్యూస్ :**

నియోజకవర్గం వ్యాప్తంగా ఫీజుల కోసం విద్యార్థులను వేధిస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని రేపు జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సిద్ధార్థ్, ఏఐఎస్ఎఫ్ తాలూకా కార్యదర్శి చిరంజీవి మాట్లాడుతూ అనంతపురం నగరంలో రెండు రోజుల క్రితం నారాయణ జూనియర్ కళాశాలలో ఫీజుల కోసం విద్యార్థులను వేధిస్తుండడంతో విద్యార్థి కళాశాల భవనం పైనుంచి దూకి ఆత్మహత్య ప్రయత్నం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ ఆత్మహత్యా ప్రయత్నానికి కారణం నారాయణ కళాశాల ఫీజులు కట్టాలని వేధింపులు అన్నారు. కళాశాలను సీజ్ చేసి కళాశాల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థులను విద్యార్థుల తల్లితండ్రులను ఫీజుల కోసం పరీక్షల సమయంలో వేధిస్తుండడం జరుగుతుందన్నారు. పరీక్షలు తొందరలోనే జరుగుతున్న సందర్భంగా మీ విద్యార్థులు కళాశాల స్కూల్ ఫీజును మొత్తం చెల్లిస్తేనే మీ పిల్లలకు పరీక్షలు పెడతామని విద్యాసంస్థల యాజమాన్యులు విద్యార్థులను తల్లిదండ్రులను భయపెడుతున్నారన్నారు. అనంతపురం నగరంలో నారాయణ విద్యాసంస్థల్లో అమ్మాయి ప్రత్యక్షంగా వీడియో రూపంలో మా కుటుంబ సమస్యల వలన ఫీజు కట్టలేమని తెలిపిన కూడా ఇంతవరకు నారాయణ కళాశాల పైన చర్యలు తీసుకోకుండా ఉండడంలో జిల్లా విద్యాశాఖ అధికారుల అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. నారాయణ కళాశాలకు వత్తాసుగా పనిచేస్తున్న జిల్లా ఆర్ఐవోను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నారాయణ విద్యాసంస్థల్లో జరిగిన ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ నారాయణ కళాశాలను సీజ్ చేసి యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా జరిగే కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల బంద్‌కి విద్యాసంస్థల యాజమాన్యులు ప్రజలు విద్యార్థులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు సింహాద్రి నాయక్, వినోద్, మహేష్, రాజేష్, శివ, ఏఐఎస్ఎఫ్ నాయకులు, సంజీవ్, చంద్రశేఖర్, జవీద్ తదితరులు పాల్గొన్నారు.

# సునీల్ రావూర్‌కు టికెట్ కేటాయించాలి

**- బళ్లారి బలిజ సంఘం డిమాండ్**



**బళ్ళారి, ఫిబ్రవరి 09, మనం ప్రతినిధి :**

అనేక సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి సేవలందించిన యువ నాయకుడు, రావూర్ సునీల్‌కు కాంగ్రెస్ పార్టీ బళ్ళారి సిటీ స్థానం ఈసారి టికెట్ కేటాయించాలని, జిల్లా బలిజ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పత్రిక భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో సంఘం ప్రముఖులు రమేష్ బుజ్జి, తిప్పేస్వామి మాట్లాడారు. బళ్లారి సిటీ నియోజకవర్గ పరిధిలో బలిజ సమాజానికి చెందిన ఓటర్లు 23,000 మందికి పైగా ఉన్నట్లు, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా 45 లక్షల జనాభా ఉందన్నారు. తమ సమాజానికి చెందిన యువకుడు రావూరు సునీల్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ ముగించి కొంతకాలం భారతీయ జీవిత బీమా సంస్థలు ఉద్యోగం చేశారన్నారు. అనంతరం రాజకీయాల ఆసక్తి పై గత ఏడు సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తున్నట్టు తెలిపారు. గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి శ్రమించారని తెలిపారు. ఉత్తర కర్ణాటకలో ఉన్న 103స్థానాలలో తమ సమాజానికి కేవలం ఒకే ఒక్క టికెట్టు ఆశిస్తున్నట్టు వారు పేర్కొన్నారు. రావూరి సునీల్‌కు ఈసారి కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయిస్తే, అతని విజయం కోసం బలిజ సమాజంలోని ప్రతి ఒక్కరూ శ్రమిస్తామన్నారు. సామాన్య కుటుంబంలో జన్మించిన రావూరి సునీల్ పేద ప్రజల కష్టాలు తెలిసినవాడని, అన్నివేళలా అందరికీ అందుబాటులో ఉండే నాయకుడని, ఇలాంటి వారికి ప్రస్తుత పరిస్థితుల్లో జనం ఓట్లు వేస్తారని కాంగ్రెస్ పార్టీ నాయకుడు డీకే శివకుమార్, సిద్ధరామయ్య తెలుసుకోవాలి అన్నారు. రాహుల్ సునీల్‌కు ఈసారి కాంగ్రెస్ టికెట్ కేటాయించకపోతే బలిజ సమాజంలో వివిధ పార్టీలకు ఓట్లు చీలే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో బలిజ సమాజం నాయకుడు మాజీ ఎమ్మెల్యే నిరంజన్ నాయుడు, సమాజం ప్రముఖుల ప్రేమ్ బాబు, ఉదయ్ కుమార్ కాంద్ర సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృ అభియాన్

**విడపనకల్లు, ఫిబ్రవరి 09, మనంన్యూస్ :**

విడపనకల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ జె.వి.శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి సురక్షిత మాతృ అభియాన్ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రమాదకర లక్షణాలు గల 25 మంది గర్భవతులకు బీపి, షుగర్, హెచ్ బీ, యూరిన్ షుగర్ వంటి పరీక్షలు నిర్వహించారు. వారు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. గర్భవతులు ఆకుపచ్చని ఆకుకూరలు బచ్చలి ఆకు, మునగాకు, విటమిన్ సి గల పండ్లు, పాలు, గుడ్డు లాంటి పోషకాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కె.సి.మునెమ్మ, జి.జయభారతి, ఎంపీ హెచ్ఎస్ఎఫ్ శర్మష్ వలి, ఎంపీహెచ్ఎస్ఎం, ఎంఎల్‌హెచ్‌పిఎస్, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం



విడపనకల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి సురక్షిత మాతృ అభియాన్ కార్యక్రమానికి అంగడి చెన్నప్ప 25 మంది గర్భవతులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి నెలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని తన జీవితాంతం నిర్వహిస్తానని తెలియజేశారు.

# భారత తపాలాశాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోండి : పోస్టు మాస్టర్ మధు



**అమరాపురం, ఫిబ్రవరి 09, మనంన్యూస్ :** భారత తపాలా శాఖలో అందిస్తున్న సుకన్య సమృద్ధి యోజన పథకంతో పాటు వివిధ బెనిఫిట్ ఇన్సూరెన్స్ పథకాలను సద్వినియోగం చేసుకుని లబ్ధిపొందాల్సిందిగా హలుకూరు బ్రాంచ్ పోస్టు మాస్టర్ మధు తెలిపాడు. గురువారం తన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. మన భారత ప్రభుత్వం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నివసించే పది సంవత్సరాల లోపు వయస్సుగల ఆడపిల్లలకి సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని 2015లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. కానీ ఇంకనూ చాలామంది చిన్నారులు ఈపథకాన్ని ఇప్పటివరకూ వినియోగించు కాలేదన్నారు ఈనెల 9, 10వ తేదీలల్లో మన గ్రామంలో ఉన్న బ్రాంచ్ పోస్ట్ కార్యాలయంలో సుకన్య సమృద్ధి ఖాతాల (ఎస్ఎస్ఏ) మేళా నిర్వహించబడుతుందన్నారు. కావున ఆరోజుల్లో 10 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఆడపిల్లకి సంబంధిత తల్లిదండ్రులు గాని సంరక్షకులు గాని రూ.250/- నగదు, తమ యొక్క ఆధార కార్డు పాన్ కార్డు రెండు ఫోటోతో ఆడబిడ్డ యొక్క పుట్టిన తేదీ ధృవీకరణ పత్రం కాపీ తీసుకొని మన బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌కి వస్తే సుకన్య సమృద్ధి ఎకౌంటు ఓపెన్ చేయబడుతుందన్నారు. మన ఆడపిల్లల బంగారు భవిష్యత్తుకు కొండంత అండ ఈ సుకన్య సమృద్ధి అకౌంట్. సుకన్య సమృద్ధి ఖాతా కాలపరిమితి 15 సంవత్సరాలు. కానీ ఈ ఖాతా ప్రారంభించిన 21 సంవత్సరాల తరువాత మాత్రమే మెచ్యూరిటీ అవుతుంది. ఈ పథకంలో ఖాతా కలిగిన అమ్మాయి 18 సంవత్సరాలు నిండిన తరువాత ఉన్నత విద్య కొరకు అప్పటి వరకు జమైన మొత్తంలో నుండి 50శాతం వరకు నగదు ఉపసంహరణ చేసుకోవచ్చు. ఒకవేళ వివాహం అయినచో మొత్తం నగదు ఉపసంహరణ చేసుకోవచ్చున్నారు. ఒక కుటుంబంలో గరిష్టంగా 10 ఏళ్ల వయసులోపు ఇద్దరు ఆడపిల్లలకు ఈ ఖాతాను ప్రారంభించవచ్చు. కేవలం రూ.250 రూపాయలతో ఖాతాను ప్రారంభించవచ్చున్నారు. ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.250 నుండి 1,50,000 వరకు జమ చేసుకోవచ్చు. ఈ ఖాతాలో జమ చేసిన మొత్తానికి వార్షిక చక్రవడ్డీ వస్తుందన్నారు. ఈ సంవత్సరం ఎస్ఎస్ఏ అకౌంట్‌కి వడ్డీ రేటు 7.6 శాతంగా ఉందన్నారు. ఉదాహరణకి ఒక నెలకు వెయ్యి రూపాయలు దాచారు అనుకుందాం. అప్పటికి పాప వయసు సంవత్సరం నిండింది అనుకుందాం. సొమ్మును 15 సంవత్సరాల పాటు కట్టాలి. 21 సంవత్సరాలు తర్వాతే మెచ్యూరిటీ అవుతుంది. మనం కట్టే అమౌంటు 1,80,000 మాత్రమే. అప్పుడు మనకి చేతికి వచ్చే అమౌంటు రూ.5,10, 373/- రూపాయలు. అంటే మనకి వచ్చే వడ్డీ రూ.330373/- రూపాయలు. కావున దీనిబట్టి మనకు అర్థమయింది ఏంటంటే భారత ప్రభుత్వం ప్రవేశపెట్టే అన్ని చిన్న మొత్తాల పథకాల కంటే చాలా ఉత్తమమైన పథకంగా ఎస్ఎస్ఏను మనం పరిగణించవచ్చున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఎక్కువ అమౌంట్ కట్టలేని సందర్భంలో ఈ చిన్న మొత్తంలో ప్రతి నెలా జమా చేస్తే చాలా ఎక్కువ లాభాన్ని ఆశించవచ్చన్నారు. మన పాపకి వివాహం చేసే సమయానికి ఇబ్బంది పడవలసిన అవసరం లేదన్నారు. కావున ఈ సదావకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని లబ్ధిపొందాల్సిందిగా మధు కోరాడు.

# ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

## - ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏపీఎస్ఎఫ్, బీసీఎస్సీఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్



**అనంతపురం, ఫిబ్రవరి 09, మనంన్యూస్ :** ఫీజుల కోసం విద్యార్థులను వేధిస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏపీఎస్ఎఫ్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థి సమైక్య సంఘాల నాయకులు విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చారు. ఈమేరకు గురువారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుల్లాయ్ స్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ ఏపీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆకుల రాఘవేంద్ర బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్ మాట్లాడుతూ.. నగరంలోని నారాయణ జూనియర్ కళాశాలలో ఫీజుల కోసం విద్యార్థులపై వేధింపులు అధికమౌతున్నాయని మండిపడ్డారు. దీంతో ఇంటర్ విద్యార్థిని కళాశాల భవనం పైనుండి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని ఆవేదన వ్యక్తంచేశారు. విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి కారణమైన నారాయణ కళాశాల యాజమాన్యం పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే కళాశాలను సీజ్ చేసి భవిషత్‌లో ఇలాంటి దారుణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థులను వారి తల్లితండ్రులను ఫీజుల కోసం పరీక్షల సమయంలో ఇబ్బందులకు గురి చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. పరీక్షలు దగ్గర పడటంతో విద్యార్థులు కళాశాల, పాఠశాల ఫీజులను మొత్తం చెల్లిస్తేనే పరీక్ష రాయడానికి అనుమతిస్తామని విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులను భయపెడుతున్నారని మండిపడ్డారు. ఇంత జరుగతున్నా నారాయణ కళాశాలపై చర్యలు జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యం ఏమిటని సూటిగా ప్రశ్నించారు. నారాయణ కళాశాలకు వత్తాసుగా పనిచేస్తున్న జిల్లా ఆర్ఐవోను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నారాయణ విద్యాసంస్థల్లో జరిగిన ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ నారాయణ కళాశాలను సీజ్ చేసి యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా శుక్రవారం జరిగే కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల బంద్‌కు విద్యాసంస్థల యాజమాన్యాలు, ప్రజలు, విద్యార్థులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి రమణయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉమా మహేష్, నాయకులు ఆనంద్, నారాయణస్వామి, ఆనంద్, మంజు, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కాపాడండి



**రాప్తాడు, ఫిబ్రవరి 09, మనంన్యూస్ :** మండలంలోని ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా రెవెన్యూ అధికారులు కాపాడాలని టీడీపీ మండల కన్వీనర్ కొండప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, పుల్లలరేవు మాజీ ఎంపిటిసి సాయినాథ్ నాయుడు మండల టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం రాప్తాడు టీడీపీ కార్యాలయం నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు టీడీపీ నాయకులు ర్యాలీ చేపట్టి తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని పుల్లలరేవు గ్రామంలో 13 సర్వే నెంబర్లు 14.57 ఎకరాల ప్రభుత్వ భూమిని వైసీపీ నాయకులు కబ్జా చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు కబ్జాదారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను వైసీపీ నాయకులు కబ్జా చేసుకుని అనుభవిస్తున్నారు. రెవెన్యూ అధికారులు స్పందించి వాటిని కాపాడాలని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ నారాయణస్వామి, సర్పంచులు తిరుపాలు, నరేష్, ఎంపిటిసిలు జాఫర్, రవి, మరురు గోపాల్, గంగలకుంట రమణ, కిష్ట, పుల్లలరేవు ప్రసాద్, కిషోర్, భోగినేపల్లి ముత్యాలమ్మ, బొమ్మపర్తి శ్రీనివాసులు, ఎర్రగుంట గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజా, భోగినేపల్లి వెంకటేష్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

### విజయవాడ దుర్గమ్మ ఆలయ ట్రస్ట్ చైర్మన్‌గా

# కర్నాటి రాంబాబు నియామకం హర్షనీయం

## - సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన సగర ఉప్పర యువజన సంఘం అధ్యక్షులు నవీన్



**అనంతపురం, ఫిబ్రవరి 09, మనంన్యూస్ :** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన విజయవాడ దుర్గమ్మ ఆలయ ట్రస్ట్ చైర్మన్గా కర్నాటి రాంబాబు నియమించడం హర్షనీయమని సగర ఉప్పర యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నవీన్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఏ రాజకీయ పార్టీ కూడా ఉప్పర సగరులకు సరైన గుర్తింపు ఇవ్వలేదని, రాష్ట్ర ముఖ్యమంత్రికి వైయస్ జగన్మోహన్ రెడ్డి తమకు రాజకీయంగా గుర్తింపునిస్తూ గిద్దలూరు ఎన్నికల ఇన్‌చార్జ్‌గా బంగారు శీనయ్యను నియమించడంతోపాటు విజయవాడ కనకదుర్గమ్మ దేవాలయ ట్రస్ట్ చైర్మన్గా రాంబాబుకు అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు నవీన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, వరదరాజులు, రాజేష్, కోదండపాణి, అశోక్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నామకరణ మహోత్సవనకు హాజరైన పాండురంగప్ప



**మడకశిర, ఫిబ్రవరి 09, మనంన్యూస్ :** రోళ్ల మండల పరిధిలోని కాలువపల్లి గ్రామంలోని శ్రీ రంగనాథ్ స్వామి దేవాలయంలో గురువారం జరిగిన హెచ్‌టీ హళ్లి గ్రామానికి చెందిన మైత్రమ్మ బండి రంగప్ప మనుమడి నామకరణ మహోత్సవ వేడుకలకు రాష్ట్ర బిసి సాధికారత వక్కలిగ కన్వీనర్ వివిం పాండురంగప్ప హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం చిన్నారి కుటుంబం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కాలువపల్లి శ్రీ రంగనాథ స్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో పాండురంగప్ప ఆలయ అర్చకులు శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమలో మాజీ సర్పంచ్ సన్నమారేగౌడ్, రాష్ట్ర కుంచిటిగా డైరెక్టర్ నారాయణప్ప ఎస్.శ్రీరంగప్ప, సీనియర్ నాయకుడు ఎస్.తిమ్మప్ప, బండి రంగనాథ్, బండి రమేష్, బండి రంగనాథ్ బండి గోవిందప్ప, రామే గౌడ్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రయోగశాల పరిశీలన

**పెనుకొండ, ఫిబ్రవరి 09, మనంన్యూస్ :** పట్టణంలోని డాక్టర్ వైయస్సార్ ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్టింగ్ ప్రయోగశాలను గురువారం తిరుపతి రీజనల్ కోడింగ్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మల్లికార్జునయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రయోగశాలలు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించేందుకు ఉపయోగపడాలన్నారు. అలాగే ఎరువులు నాణ్యత, పరీక్షలు, మౌలిక వసతులపై ఆరా తీశారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడంలో ప్రయోగశాలలు కీలకపాత్ర వహించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు స్వయంప్రభ, మండల వ్యవసాయ అధికారి సురేంద్రనాయక్, ల్యాబ్ సహాయకులు చక్రపాణి రెడ్డి, నరసింహమూర్తి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం : ఎమ్మెల్యే కేతిరెడ్డి

**ధర్మవరం, ఫిబ్రవరి 09, మనంన్యూస్ :** ప్రజా సంక్షేమమే ప్రభుత్వం యొక్క లక్ష్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం పట్టణంలోని నూతన కూరగాయల మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్ ఎమ్మెల్యే ప్రారంభించారు. తొలుత పూజలు నిర్వహించిన తర్వాత, కీర్తిశేషులు వైయస్సార్ విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. తదుపరి 102 గదులను ఎమ్మెల్యేతో పాటు చైర్మన్ లింగం నిర్మల, వైస్ చైర్మన్లు పేనుజూరి నాగరాజు, భాగ్యలక్ష్మి, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం ఈ ఈ సత్యనారాయణ, తదితరులచే గదులకు రిబ్బన్ కట్ చేసి ప్రారంభింపజేశారు. అనంతరం ఎమ్మెల్యే కేతిరెడ్డి మాట్లాడుతూ.. 1.79 ఎకరాల్లో 8 కోట్ల వ్యయముతో ఈ నూతన కూరగాయల మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్ భవనాలను పూర్తి చేయడం నిజంగా సంతోష్దాయకమన్నారు. కేవలం 13 నెలల వ్యవధి కాలంలోనే 102 గదులు 51 షెడ్లు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. కనీ విని ఎరుగని రీతిలో ఈ నూతన కాయగూరల మార్కెట్ చిన్న, పెద్ద వ్యాపారస్తులకు ఉపయోగ ముతోపాటు జీవన విధానానికి అత్యంత కీలకం అవుతుందన్నారు. ఈ నూతన కాయగూరల మార్కెట్ నిర్మాణానికి సహకరించిన వ్యాపారస్తులందరికీ కూడా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో కాయగూరల మార్కెట్ చాలా అధ్వాన్న స్థితిలో ఉండేదని, వర్షాకాలం వస్తే బురదమయం అయ్యేదని, అలాంటిది ఈసారిఆ అవకాశం లేకుండా చక్కగా వ్యాపారస్తులు తమ వ్యాపారాన్ని చేసుకొనేలా చేయడం



జరిగిందన్నారు. గతంలో మార్కెట్ నుంచి 28వేల రూపాయల ఆదాయం వచ్చేదని నేడు దాదాపు రెండు లక్షల వరకు ఆదాయం లభిస్తుంది అన్నారు. ప్రజా అభివృద్ధిని ఓరవుకనే కొన్ని రాజకీయ పార్టీలు బురద చల్లడం ఇకనైనా మానుకోవాలని, చేతనైతే అభివృద్ధికి చక్కటి సలహాలు ఇచ్చి, అభివృద్ధికి పాటుపడాలని హితవు పలికారు. ఇంకను చిన్న, పెద్ద వ్యాపారస్తులకు ఏదైనా సమస్యలను ఎదురైతే నా దృష్టికి తీసుకొని వస్తే, అధికారుల ద్వారా పూర్తి దశలో పరిష్కారం చేస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ లింగం నిర్మల, వైస్ చైర్మన్లు పెనుజురి నాగరాజు, భాగ్యలక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు, పట్టణ వార్డు కౌన్సిలర్లు వ్యాపారాస్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అంజినేయుడిని దర్శించుకున్న రాష్ట్ర హై కోర్టు జడ్జి

**గుంతకల్లు, ఫిబ్రవరి 09, మనంన్యూస్ :** కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి కె.శ్రీనివాస్ రెడ్డి, కుటుంబసభ్యులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరిని ఆలయ ఈఓ, వేద పండితులు, అర్చకులు, ఆలయ అధికారులు, పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. పూజ అనంతరం శేషా వస్త్రం, స్వామి వారి ఫొటో, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# అప్పర్‌భద్ర ప్రాజెక్ట్‌కు అనుమతులివ్వడంపై పోరాడుతాం

- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి
- ఇరిగేషన్ రంగాన్ని నిర్వీర్యం చేసిన ఘనుడు చంద్రబాబు
- ఏపీని నాశనం చేసిన కర్ణాటక కాటన్‌దొర చంద్రబాబు
- ఆయన హయాంలోనే కర్నాటక రాష్ట్రం అనేక ప్రాజెక్ట్‌లు నిర్మించుకుంది



**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 09, మనంన్యూస్ :** అప్పర్‌భద్ర ప్రాజెక్ట్‌కు కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వడంపై రాష్ట్ర ప్రభుత్వం పోరాడుతుందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం ఆయన అనంతపురంలో విలేకరులతో మాట్లాడారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బతికున్నంత కాలమూ అప్పర్ భద్ర ప్రాజెక్టుకు ఎలాంటి కేటాయింపులు, అనుమతులు రాలేదు. 2010లో కృష్ణా వాటర్ 9టిఎంసీలను కేటాయించారు. 2011లో దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్లి స్టే తెచ్చింది. ఈరోజుకు కూడా అప్పర్‌భద్ర ప్రాజెక్ట్‌కు కేటాయింపులు లేవు. అలాగే పట్టిసీమ డైవర్షన్ ద్వారా గోదావరి నీటిని కృష్ణా బేసిన్‌కు మళ్లించారనే సాకుతో తమ రాష్ట్రానికి అదనంగా 25 టిఎంసిల నీటిని కేటాయించాలనే వాదనను తీసుకొచ్చిన కర్నాటక రాష్ట్రం ఆనీటిని కూడా అప్పర్‌భద్ర ప్రాజెక్టుకు వినియోగించుకోవడానికి డీపీఆర్ పొందుపరిచింది. 2017లో తెలుగు దేశం ప్రభుత్వ హయాంలోనే కర్నాటక ప్రభుత్వం అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ కోసం స్టేజ్–2 ఫారెస్ట్ క్లియరెన్స్‌కు అనుమతులు తెచ్చుకుంది. అలాగే స్టేజ్–2 ఎక్స్‌ప్యాన్సన్‌కు కూడా అనుమతులు తీసుకున్నారు. అయితే చంద్రబాబు ప్రభుత్వం ఏమాత్రం స్పందించలేదు. అభ్యంతరాలు చెప్పలేదు. దీనిపై మన రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో అఫడవిట్ ఫైల్ చేయడం జరిగింది. 2019లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పలుమార్లు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ కేంద్రానికి లేఖలు రాశాం. అయినా కూడా 2020లో కేంద్ర ప్రభుత్వం దాదాపు 29 టిఎంసిలపైగా అప్పర్‌భద్ర ప్రాజెక్ట్‌కు నీటిని కేటాయించింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో అఫడవిట్ ఫైల్ చేసింది. కేంద్ర ప్రభుత్వం తాజా నిర్ణయంపై ఖచ్చితంగా న్యాయ పోరాటం చేస్తాం. రైతులు, వ్యవసాయం, సాగునీటి రంగం పట్ల చంద్రబాబు హయాంలో జరిగిన నిర్లక్ష్యపు ఆనవాళ్లు ఈరోజుకు కూడా చేదు గుళికలు అందించే పరిస్థితి కనిపిస్తోంది. చంద్రబాబు ముఖ్యమంత్రి ఉన్న 1995–2004లో దేశ రాజకీయాలను శాషించానని చెప్పుకునే కాలం. కర్నాటకకు చెందిన దేవేగౌడ ప్రధానిగా ఉన్న సమయంలో కేంద్రం ఏఐబీపీ అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చి వేల కోట్ల రూపాయల నిధులను కర్నాటకకు ఖర్చు చేశారు. ఇదే సమయంలో ఆల్మట్టి డ్యాం ఎత్తుపెంచారు. నారాయణపూర్ డ్యాం నిర్మించారు. కర్నాటకలో వారు పెట్టుకున్న లక్ష్యంలో కేవలం 2.5 లక్షల ఎకరాల మినహా మొత్తం సాగు యోగ్యం కాని భూములను సాగులోకి తెచ్చుకున్నారు. అది కర్నాటకకు సువర్ణయుగం. చంద్రబాబు ఎంత గొప్ప మహానుభావుడు అంటే 'మనసులో మాట' పేరు ఈఓ తన ఆత్మకథ రాసుకున్న పుస్తకంలో 'ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం ఖర్చు చేయడం దండగ. ఆ డబ్బులు తిరిగి రావు. కాబట్టి ఆ మేరకు నిధులు ఇతర రంగాలకు మళ్లించడం సబబు' అని సెలవు ఇచ్చాడు. వ్యవసాయం దండగ అని చంద్రబాబు మాట్లాడిన విషయం రాష్ట్రానికి తెలుసన్నారు. చంద్రబాబు హయాంలో ఇరిగేషన్ కోసం కర్నాటక ప్రభుత్వం 100 రూపాయలు ఖర్చు చేస్తే ఏపీలో చంద్రబాబు 50–60 రూపాయలు ఖర్చు చేశారు. ఇరిగేషన్ రంగాన్ని నిర్వీర్యం చేశాడు. కర్నాటక ప్రభుత్వం బాగా దూకుడగా ఇరిగేషన్ ప్రాజెక్టులు తీసుకొచ్చిన కాలంలో చంద్రబాబు మన రాష్ట్రంలో నిర్వీర్యం చేశాడు. 2004లో చంద్రబాబు దిగిపోయే నాటికి 2003–04లో 1600 కోట్లు ఖర్చు చేస్తే వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వచ్చిన తర్వాత 2004–05లో 3300 కోట్లు, ఆ తర్వాత 6వేల కోట్లు, 9వేల కోట్లు, 12వేల కోట్లు, 16వేల కోట్లు కేటా యించి సాగునీటి రంగాన్ని కొత్త పుంతలు తొక్కించారు. కోటి ఎకరాల సాగునీటి లక్ష్యంగా లక్ష కోట్లతో జల యజ్ఞం పథకాన్ని తీసుకొచ్చారు. చంద్రబాబు నిస్సాయత వల్లే కర్నాటక రాష్ట్రం అనేక ప్రాజెక్టులను పూర్తి చేసుకుంది. ఈ పాపానికి చంద్రబాబును జైల్లో పెట్టడమా, ఉరి తీయడమో ఏది కరెక్టే ప్రజలే చెప్పాల న్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం రూరల్ జెడ్పీటీసీ జూటూరు చంద్రకుమార్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 11న విద్యుత్‌కి అంతరాయం

**గుంతకల్లు ఫిబ్రవరి 09, మనంన్యూస్ :** గుంతకల్లు సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు ఫిబ్రవరి 11న శనివారం అంతరాయం ఉంటుందని ప్రజలు సహకరించాలని గుంతకల్లు డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రంగస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. 220 కేవి /33 కేవీ సబ్ స్టేషన్, గుత్తిలో మరమ్మత్తుల కారణంగా గుంతకల్లు మండలం పరిధిలో 11న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

## ఘనంగా జరిగిన ధ్వజస్తంభ ప్రతిష్ఠ



**ధర్మవరం, ఫిబ్రవరి 09, మనంన్యూస్ :** పట్టణంలోని దుర్గా నగర్‌లో ఈనెల 8వ తేదీ నుండి 12వ తేదీ వరకు శ్రీ శీతల దేవి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయి. ఇందులో భాగంగా మొదటి రోజు బుధవారం గంగ, గోపూజ, యాగశాల ప్రవేశము, గణపతి పూజ, ప్రతిష్టా సంకల్పము, సాయంత్రం ప్రధాన కలశ స్థాపనం, నవగ్రహ గంటా పారాధనం, దీక్ష హెూమాలు, రెండవ రోజు గురువారం సహిత దీక్ష హెూమాలు, వేద పారాయణం, వేద మంత్రాల నడుమ ధ్వజస్తంభ ప్రతిష్టాపన అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొలుత సహిత, దీక్ష హెూమం పారాయణధులు ఆరు మంది రూత్వీకుల సహకారంతో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ప్రతిరోజు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నము, రాత్రి భక్తులకు భోజనాన్ని పంపిణీ చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ సాకే చిన్నకృష్ణ, బెస్త రామకృష్ణ నువ్వు మాట్లాడుతూ.. ఈ ఆలయ నిర్మాణానికి 121 మంది 5 లక్షల నుండి 10,116 రూపాయల వరకు నగదును విరాళంగా ఇచ్చిన వారందరికీ కూడా ప్రత్యేక కృతజ్ఞతలతో పాటు ప్రత్యేక పూజలు కూడా చేయించారు. ఈ కార్యక్రమంలో గుడి నిర్మాణ సేవాకర్తలు సింగంశెట్టి రామాంజనేయులు, లక్ష్మీనారాయణ, గౌరవం రాము ,పసులూరి పెద్ద పోతులయ్య, పంకం నాగరాజు, అంకె నారాయణస్వామి, బాబయ్య, ఎర్ర జిన్నెల అశ్వత్థ నారాయణ తోపాటు అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

## పట్టణంలో చైర్మన్ సుడిగాలి పర్యటన



**మడకశిర, ఫిబ్రవరి 09, మనంన్యూస్ :** మడకశిర పట్టణంలో గురువారం నగరపంచాయతీ చైర్మన్ లక్ష్మీనరసమ్మ తనయుడు వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ ఎస్.జయరాజ్ సుడిగాలి పర్యటన చేపట్టారు. ఈ సందర్బంగా 7వ వార్డులో నగర పంచాయతీ ప్రజలకు తాగునీటి సరఫరా చేయు వాటర్ ట్యాంక్ నిలుపుదలకు నీడ, కాంపౌండ్ గోడ నిర్మాణం, మోటార్ ఇంజన్ రూం కట్టడానికి స్థలపరిశీలన చేపట్టారు. అదేవిదంగా పాలు చోట్ల జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఇంజనీర్ రవిశంకర్ రెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, పట్టణ సోషల్ మీడియా కో కన్వీనర్లు నవీన్, చిరు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ ఏర్పాటు

**పెనుకొండ, ఫిబ్రవరి 09, మనంన్యూస్ :** పట్టణంలోని బీసీ వెల్ఫేర్ బాలుర రెసిడెన్షియల్ హాస్టల్లో గురువారం ఆర్ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి సాహితి గగన్ మహల్ ట్రస్ట్ అధ్యక్షులు, న్యాయవాది ప్రతాప్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముంబాయికి చెందిన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండీ సీఈవో ఎంవి రావుకు హాస్టల్లో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని త్రాగునీటి సమ స్యను వివరించడం జరిగిందన్నారు. ఆయన అంగీకారం తెలిపిన వెంటనే ఇక్కడ ఆర్ఓ నిర్మాణ ప్లాంట్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ త్రాగునీటి ప్లాంటును ఈరోజు ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్లాంటును కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ క్రింద సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ హెూమ్ లోన్ ఫైనాన్స్ లిమిటెడ్ నిధులు మంజూరు చేశారన్నారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ గంగాధర్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.